నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 30 నవంబర్ 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 12
THURSDAY, NOVEMBER 30, 2023 | | PAGES



సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది

# నేడే పోలింగ్

- జిల్లావ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- విధుల్లో 5,252 మంది ఉద్యోగులు, 2,800 మంది పోలీసులు
- భారీ భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల తరలింపు
- ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటలకు వరకూ పోలింగ్
- వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేయనున్న అధికారులు



జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో శాసనసభ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. భారీ భద్రత నడుమ అధికారులు, సిబ్బంది సంబంధిత పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని తరలించారు. మావోయిస్టు ప్రభావిత జిల్లా కావడంతో గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. మొత్తం 1,098 పోలింగ్ కేంద్రాల్లో పీవోలు 1,313, ఏపీవోలు 1,313, ఓపీవోలు 2,626 మంది విధులు నిర్వర్తించనున్నారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 512 కేంద్రాలను అధికారులు పర్యవేక్షించనున్నారు. 720 కేంద్రాల్లో సీసీ టీవీలను ఏర్పాటు చేశారు. క్రిటికల్ సెంటర్లుగా గుర్తించిన 320 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు.

*- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)*



కొత్తగూడెంలో పోలింగ్ సామగ్రిని సరిచూసుకుంటున్న అధికారులు, సిబ్బంది

# చేతికి చిక్కితే శల్యమే..!

## కాంగ్రెసోళ్ల కక్షపూరిత మాటలతో దిగులు

- 3 గంటల కరెంటు మాకొద్దంటున్న కర్షక లోకం
- పాత పటేల్, పట్వారీ వ్యవస్థతో ఇండ్లల్లో చిచ్చు
- రెండు పంటలకు సాగు నీరిస్తున్న సీఎం కేసీఆర్
- భూముల విలువ పెంచిన ధరణి పోర్టల్
- బీఆర్ఎస్‌కే మా మద్దతు అంటున్న కర్షకులు




పదేళ్లు వెనక్కెళ్తే కనిపిస్తాయి రైతుల బాధలు.. పంటలు పండించేందుకు పడరాని పాట్లు పడ్డారు. వేళాపాళా లేని కరెంటు కోతలతో పొలాల వద్దే జాగారాలు చేశారు. నరకయాతన అనుభవించారు. లో ఓల్టేజీ సమస్య, సాగునీరు సరిగా లేక పంటలు ఎండిపోయి భూములన్నీ బీళ్లను తలపించేవి. చాలామంది రైతులు వ్యవసాయం వదిలేయడంతో బాగా పంటలు పండే భూములు సైతం బీళ్లుగా మారాయి. అప్పుడొచ్చింది తెలంగాణ ప్రభుత్వం. ముఖ్యమంత్రిగా కేసీఆర్ పగ్గాలు చేపట్టారు. అన్నదాతలపై దృష్టిపెట్టారు. సమస్యలను సమూలంగా రూపుమాపి వ్యవసాయాన్ని పండుగ చేశారు. దీంతో రైతన్నలు సుభిక్షంగా ఉన్నారు. మోములు చెరగని చిరునవ్వులతో కళకళలాడుతున్నాయి. ఈ తరుణంలో అబద్ధాల కాంగ్రెస్ కుట్రలు చేసి అధికారం కోసం పాకులాడుతున్నది. 3 గంటల విద్యుత్, 10హెచ్‌పీ మోటర్లతో పంటలు పండించుకోవచ్చని రైతులను ముంచే మాటలు మాట్లాడుతున్నారు. అదే జరిగితే మళ్లీ భూములన్నీ బీళ్లుగా మారడం ఖాయం.. రైతన్నల ఇంట నిత్యం కన్నీళ్లు ఖాయం. నిరంతరం తమ బాగు గురించి ఆలోచించే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు అంటూ స్పష్టం చేస్తున్నారు రైతులు.

*- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)*

# పోలింగ్‌కు భారీ బందోబస్తు

- శాంతిభద్రతలకు విఘాతం కలుగొద్దు
- ఎస్పీ డాక్టర్ వినీత్ జీ
- పోలీస్ అధికారులకు దిశానిర్దేశం

3



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వినీత్ జీ